ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

16+4

శుక్రవారం 6 ఏప్రిల్ 2018



జేఎన్‌టీయూకే ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వార్షికోత్సవంలో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు

# ఐఎస్‌టీ విభాగ బలోపేతానికి ఆద్యులు వర్సిటీ వీసీలే..!

## - వార్షికోత్సవంలో రెక్టార్ పూర్ణానందం





డైరీఫారమ్ సెంటర్, ఏప్రిల్ 5: వర్సిటీలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఎస్‌టీ) విభాగాలు బలోపేతమయ్యాయంటే, ఇక్కడ వీసీలుగా పనిచేసిన అల్లం అప్పారావు, తులసీరామ్‌దాస్‌లే కారకులని జేఎన్‌టీయూకే రెక్టార్ ప్రొఫెసర్ కె. పూర్ణానందం తెలిపారు. ఐఎస్‌టీ విభాగాన్ని వర్సిటీ తొలి ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం అప్పారావు ప్రారంభించగా, రెండో ఉపలకులపతి ప్రొఫెసర్ తులసీరాందాస్ శాశ్వత భవనాలు, ప్రయోగశాలలను నిర్మించారన్నారు. ఐఎస్‌టీ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి వర్సిటీలో నిర్వహించిన వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత వీసీ ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్ ఐఎస్‌టీ విభాగా ఉన్నతికై నిధులను సమకూర్చి ఎక్కువ మంది విద్యార్థులు చేరేలా కృషి చేశారన్నారు. ఐఎస్‌టీలో ఉన్న స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ విభాగం పరిశోధనల ద్వారా పేటెంట్లు సంపాదించి జేఎన్టీయూకేను కీర్తి శిఖరాలకు చేర్చారన్నారు.ఐఎస్‌టీ విభాగం ద్వారా పరిశోధనలకు పెద్ద పీట వేస్తున్నామని, దీనికై ప్రోగ్రాం డైరక్టర్లు పలు సంస్థలతో అనుసంధానమై విద్యార్థులకు నూతన అవకాశాలు ఇచ్చుటకు మంచి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు సబ్జెక్టు పరంగా జ్ఞానాన్ని పెంపొందించుకోవడమే కాకుండా ప్రాపంచిక విషయాలను తెలుసుకున్నట్లయితే జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను సునాయాసంగా ఎదుర్కొవచ్చున్నారు. ఒత్తిడి నుంచి దూరమై ప్రతి రోజూ హృదయపూర్వకంగా అవకాశాలను అందిపుచ్చుకున్నట్లయితే విజయం వారి సొంతమవుతుందన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు, డీఈ ప్రొఫెసర్ పి. సుబ్బారావు, ఐఎస్‌టీలోని వివిధ విభాగాల ప్రోగ్రాం డైరెక్టర్‌లు తమ విభాగాల వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి




జేఎన్టీయూకేలో జగ్జీవన్‌రామ్‌కు నివాళి

డైరీఫారమ్ సెంటర్, ఏప్రిల్ 5: జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని జేఎన్టీయూకే రెక్టార్ ప్రొఫెసర్ పూర్ణానందం కొనియాడారు. హరిత విప్లవం, భూ సంస్కరణలు చేపట్టి రైతులకు దన్నుగా నిలిచారన్నారు. జయంతి వేడుకల్లో భాగంగా ఆయన జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వర్సిటీ ఆచార్యులు వి. రవీంద్ర, వి. రామలింగరాజు, ఎ. స్వర్ణకుమారి, జి. ఏసురత్నం, కె. పద్మప్రియ, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.